






# సూత్రదారులెవ్వరు..?

# పాత్రదారులెవ్వరు..?

## కక్ష్యలేవరివి..? బలైందేవరు..?



- తమ్మినేని కృష్ణయ్య హత్య కేసులో నిందితుల రిమాండ్ పై పలు అనుమానాలు
- అసలైన నిందితులను తప్పించారనే ప్రచారం
- బహిరంగంగానే ప్రకటించిన ప్రజాపంథ పార్టీ
- పోలీసులు గులాబీ వనానికి కాపలదారులంటూ విమర్శ
- మీడియాల్లో కూడా పలు కథనాలు
- అసలు కారకులేవరు..?

4లో..

ఖమ్మం ప్రతినిధి, ఆగస్టు 21(విజయం న్యూస్)

రాష్ట్ర రాజకీయాల్లోనే సంచలనంగా మారిన తమ్మినేని కృష్ణయ్య హత్య విషయంలో అనేక అనుమానాలు.. అనేక సందేహాలు.. హత్యకు కారణం ఆ కుటుంబమే అంటూ గ్రామస్థులు ఆరోపిస్తుంటే.. కాదు..కాదు.. హత్యలకు వీరే కారణం అంటూ పోలీసులు పలువురు నిందితులను అరెస్టు చేసి రిమాండ్ చేసిన పరిస్థితి ఉంది.. అంతా పర్వాలేదనుకున్నప్పటికి అసలు విషయంపై సర్వత్ర చర్చ జరుగుతోంది.. హత్యకు కారకులేవ్వరు..? హత్య చేసిందేవరు..? జైలుకు పోయేదేవ్వరు..? అంటూ కొంత మంది రాజకీయ విశ్లేషకులు ప్రశ్నిస్తున్న పరిస్థితి కనిపిస్తున్న పరిస్థితి.. ఇప్పటికే వేలాధి మంది నేటిజన్లు ఆ ప్రశ్నలను సందిస్తున్నారు..కానీ సమాధానం పోలీసులు మాత్రం తమ్మినేని కృష్ణయ్య హత్య చేసింది ఆ నలుగురే అంటున్నారు పోలీసులు.. ఆ నలుగురికి మరో నలుగురు సహాకరించారని చెబుతున్నారు.. కానీ ఎఫ్ఐఆర్ లో మొదట నమోదైన పేర్లు ఏమైనయో ఎవరికి అంతుబట్టకుండా ఉన్నది..

# దేశం మనదే..జాతి మనదే..

# ఎగురుతున్న జెండా మనదే..

- జిల్లాలో విజవంతంగా ముగిసిన స్వతంత్ర భారత వజ్రోత్సవ వేడుకలు
- హాజరైన మంత్రి పువ్వాడ..ప్రజాప్రతినిధులు
- ఇంటింట ఎగిరిన తిరంగ పతాకం
- గుండెల నిండా దేశభక్తే

దేశం మనదే..తేజం మనదే..ఎగురుతున్న జెండా మనదే...నీతిమనదే..జాతి మనదే..ప్రజల అండదండా మనదే..అందాల బందం ఉంది ఈ నెలలో.. అత్మీయరాగం ఉంది ఈ గాలిలో..ఏ కులమైనా..ఏ మతమైనా.. భారతమాతకోకటేలేరా..? ఎన్ని బేదాలున్న..ఎన్ని తేడాలున్న దేశమంటే ఏకమవుతాం..అంతా ఈ వేళ అనే పాటలో దాగున్నది మన దేశభక్తి.. ఆ భక్తి భావాన్ని దేశమంతా చూపించిన సమయం వచ్చింది.. 75ఏళ్లు పూర్తి చేసుకున్న స్వాతంత్ర్య దేశంలో భారతదేశం సాధించుకున్న ఐక్యతరాగం ఒక్కటే.. భారతీయులందరు ఒక్కటే అనే నినాదం.. అది 75వ వజ్రోత్సవంలో ప్రజలందరు చూపించారు. వారం రోజుల పాటు జరిగిన ఈ వజ్రోత్సవ వేడుకల్లో పేదల నుంచి ఉన్న వారి వరకు, కూలీ నుంచి కర్షకుడి వరకు.. సామాన్యుడి నుంచి ఉన్నవాడి వరకు కులమతబేదాలు లేకుండా ఏక గానం..ఐక్య రాగం.. జనగనమణ నినాదం. ఆ నినాదం ఇంటింట జేరింది.. ప్రతి ఇంటా త్రివర్ణ పతాకం ఎగిరింది.. దేశభక్తిని చాటడంలో ఐక్యంగా ముందుకు కదిలారు.. ఖమ్మం జిల్లాలో అది అద్భుతంగా జరిగింది. ఈ వజ్రోత్సవ వేడుకలు అంగరంగ వైభవంగా జరిగాయి. జిల్లాలో ప్రతి కార్యక్రమం విజయవంతం అయ్యింది.




6లో..

# పేదలకు నామ ఆపన్నహస్తం



- నామ చొరవతో పేదలకు ఆర్థిక భరోసా
- పార్టీలకతీతంగా ఆర్థిక సాయం
- ఎంపీ నామ క్యాంప్ ఆఫీసులో చెక్కుల పంపిణీ కార్యక్రమంలో ఖమ్మం జెడ్పీ ఛైర్మన్ లింగాల కమలరాజు

5లో..

ఖమ్మంప్రతినిధి, ఆగస్టు 21(విజయం న్యూస్):

ఎంపీ నామా నాగేశ్వరరావు ప్రత్యేక చొరవ వల్ల సీఎంఆర్ఎఫ్ ద్వారా వేలాది మంది పేదలకు ఆర్థిక భరోసా కలుగుతుందని ఖమ్మం జిల్లా పరిషత్ ఛైర్మన్ లింగాల కమలరాజు పేర్కొన్నారు. ఎంపీ నామ చొరవతో మధిర నియోజకవర్గంలోని 113 మందికి మంజూరైన రూ .37.76 లక్షల విలువైన సీఎంఆర్ఎఫ్ చెక్కులను

# మా సొసైటీకి సంబంధించిన భూమిని మాకు ఇవ్వండి

**మొండికుంట అఖిలపక్ష నాయకులు, రైతులు**

**అశ్వాపురం ఆగస్టు 21 (విజయం న్యూస్)**

భద్రాద్రి కొత్తగూడెం జిల్లా అశ్వాపురం మండలం మొండికుంట లో పాత గ్రామ పంచాయతీ కార్యాలయం వద్ద నిర్వహించిన అఖిలపక్ష నాయకులు సమావేశంలో రైతులు, అఖిలపక్షం నాయకులు మాట్లాడుతూ మొండికుంట కేంద్రంగా గల రైతులు తాము పండించిన పంటని నెల్లిపాక సొసైటీకి కొనుగోలు చేయడం కోసం నిర్వహించిన భూమిని, రైతులు పండించిన పంటను ఆరబోసుకోవడం కోసం స్థలంలో మొక్కలు నాటి రైతులను ఇబ్బందులకు గురిచేయటం మంచి పద్ధతి కాదని అఖిలపక్ష



నాయకులు అధికారులను ఖండిస్తున్నారు.రైతులు అధికారులకు ఇలా తెలియపరచడం వలన మా రైతులకు న్యాయం జరుగుతుందని. రైతుల పట్ల ప్రభుత్వానికి, అధికారులకు ఏ మాత్రం అభిమానం ఉన్న మొక్కలు నాటే కార్యక్రమాన్ని అపియెయలసి రైతులకు పరిష్కారం జరిగాక అధికారులు నిర్ణయం తీసుకోవడం మంచిది.ఒకవేళ మొక్కలు నాటితే రైతులం కలిసికట్టుగా అడ్డుకుంటామని, కేసులకైన భయపడేది లేదని స్పష్టం చేశారు.అవసరం అయితే యంఎల్ఎను కలిసి అఖిలపక్ష రైతులు అద్వర్యంలో మంత్రులును కలిసి సమస్యను వివరిస్తాం. అప్పటి వరకు వేచియుండలని అధికారులని వేడుకుంటు న్నాం. ఈ కార్యక్రమంలో సోసైటి చైర్మన్ తుక్కని మధుసుదన్ రెడ్డి, నాయకులు సర్గం బాలనరయ్య, కమటం వేంకటేశ్వరరావు, సురకంటి ప్రభాకర్ రెడ్డి, కోండబతుల ఉపెందర్, కోలు లింగా రెడ్డి, పాటి వెంకట రెడ్డి, యంగళి బిక్షం రెడ్డి, పినికేసి సుధాకర్ రెడ్డి, సత్యనారయణ, కోలు రవి, నాయకులు, రైతులు ,తదితరులు పాల్గొన్నారు.



# చిన్నారి ప్రియాన్స్‌ను అశీర్వదించిన మదన్ లాల్

**వైరా ఆగస్టు 21 (విజయం న్యూస్)**

వైరా శాంతినగర్ మిట్టపల్లి గార్డెన్స్ ఫంక్షన్ హాల్లో భారత్ టుడే ఛానల్ టివి రిపోర్టర్ సత్తెనపల్లి లక్ష్మణాచారి ఉమారాణీ దంపతుల కుమారుడు చిన్నరి ప్రియాన్స్ అన్నప్రాసన వేడుక కార్యక్రమంలో పాల్గొన్నా వైరా మాజీ శాసనసభ్యులు బాణోత్ మదన్ లాల్ చిన్నారి ప్రియాన్స్ ను ఆశీర్వదించారు ఈ కార్యక్రమంలో పలువురు జర్నలిస్టులు పాల్గొన్నారు.



# వైరాలో ఘనంగా వనోత్సవం కార్యక్రమం

**వైరా ఆగస్టు 21 (విజయం న్యూస్)**

75 స్వతంత్ర వజ్రోత్సవాలలో భాగంగా ఆదివారం వైరా మున్సిపాలిటీ పరిధిలోని14 వార్డులో మున్సిపాలిటీ కమిషనర్ వెంకటపతి రాజు ఆధ్వర్యంలో వనోత్సవం కార్యక్రమాన్ని ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమంలో ముఖ్య అతిథిగా వైరా మున్సిపల్ చైర్మన్ సూతకని జైపాల్ పాల్గొన్నారు.చైర్మన్ జైపాల్ వైస్ చైర్మన్ ముళ్ళపాటి సీతారాములు మున్సిపల్ కమిషనర్ వెంకట పతి రాజు తో కలిసి మొక్కలు నాటారు.ఈ సందర్భంగా చైర్మన్ జైపాల్ మాట్లాడుతూ ప్రతి ఒక్కరు మొక్కలు నాటి ప్రకృతి పెరుగుదలకు సహకరించాలని అన్నారు.ఈ కార్యక్రమంలో పెద్ద ఎత్తున పాల్గొని మొక్కలు నాటినారు, ఈ కార్యక్రమంలో టౌన్ ప్లానర్ ఇటుకల భాస్కర్ ,ఏ అనిత ,కౌన్సిలర్ దారేల్లి కోటయ్య, పలువురు మున్సిపల్ సిబ్బంది ప్రజలు పాల్గొన్నారు.

# కనకయ్య కుటుంబాన్ని పరామర్శించిన ఉన్నం రాజశేఖర్

**తిరుమలాయపాలెం, ఆగస్టు 21 (విజయం న్యూస్)**



తిరుమలయపాలెం మండలం జూపెడ గ్రామంలో కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకుడు మాజీ జెడ్పీటీసీ లంజపల్లి కనకయ్య, కొన్ని రోజుల క్రితం గుండెపోటుతో మరణించిన విషయం విధితమే ఆయన మొదటినుంచి కాంగ్రెస్ పార్టీలో కొనసాగుతూ చివరి శ్వాస వరకు పార్టీకి ఎనలేని సేవలు అందించారని ఆయన మరణం కాంగ్రెస్ పార్టీకి తిరనిలోటు అని కుటుంబ సభ్యులకు ప్రగాఢ సానుభూతి తెలిపారు అనంతరం ఉన్నం రాజశేఖర్ వారి కుటుంబానికి బియ్యం సహాయం గా అందిచ్చారు కనకయ్య కుటుంబానికి కాంగ్రెస్ పార్టీ ఎల్లవేళలా అండగా ఉంటుందని భరోసా ఇచ్చారు ఈ కార్యక్రమంలో తిరుమలయపాలెం మండల కాంగ్రెస్ పార్టీ నాయకులు ఎన్ యస్ యు ఐ ఖమ్మం జిల్లా ఉపాధ్యక్షులు జి మోహన్, యూత్ కాంగ్రెస్ నాయకులు బత్తుల రమేష్, నాగుల్ మీరా, మహేష్ నాయకులు తదితరులు పాల్గొన్నారు.

# ఘనంగా ప్రారంభమైన లక్ష్మీ నరసింహస్వామి యాగం



**వైరా ఆగస్టు 21 (విజయం న్యూస్)**

ఖమ్మం జిల్లా వైరా మండలం గొల్లపూడి గ్రామ సమీపంలోని పులి గుట్ట శ్రీలక్ష్మీనర్సి ంహస్వామి దేవాలయంలో పవిత్ర శోభా ప్రవిత్రోత్సవ సహిత లక్ష్మీ నరసింహ సుదర్శన్ హావనం అష్టోత్తర శత కలశాభిషేక మహొ త్సవ కార్యక్రమాన్ని దేవాదాయ శాఖ ఆధ్వర్య ంలో ఘనంగా నిర్వహించారు దేవాలయంలో లక్ష్మీ నరసింహ స్వామికి ప్రత్యేక పూజలు గో పూజ నిర్వహించారు అనంతరం యాగం కార్యక్రమాలను ప్రారంభించారు. ఈ సందర్భ ంగా యాగశాలలో పుణ్యహవచనం దీక్షాధారణ అఖండ దీపారాధన మృత్యుం గ్రహణం అంకు రార్పణ అగ్ని ప్రతిష్ఠాపన లోక కల్యాణార్థం సుదర్శన లక్ష్మీనారసింహ హొమం కార్యక్రమా లను వేదపండితులు నిర్వహించారు ఈ సంద ర్భంగా ఆలయ ఈవో ప్రసాద్ ఉత్సవాలు కమిటీ ఇన్ఛార్జ్ జగన్మోహన్ రావు మాట్లాడుతూ శ్రీ లక్ష్మీనర్సింహ స్వామి దేవాలయంలో ఈ నెల ఇరవై ఒకటి వ తేదీ నుండి ఇరవై మూడు వ తేదీ వరకు పులికొండ లక్ష్మీ నరసింహస్వామి దేవాలయం ప్రాంగణంలో ప్రత్యేకంగా యాగ శాలలో శ్రీ లక్ష్మీ నరసింహ స్వామి యాగం ప్రత్యేక పూజలు నిర్వహించడం జరుగుతుందని ఇరవై మూడవ తేదీన శ్రీ లక్ష్మీ నరసింహ స్వామివారి కల్యాణం మహా అన్నదానం జరుగుతుందని తెలిపారు ఈ కార్యక్రమంలో దేవాదాయశాఖ అధికారులు వేణుగోపాల్ నరసింహులు పీవీ రమణ వెంకటేశ్వర్లు వైరా గ్రామ సర్పంచ్ పసుపులేటి వినోద ఎస్సై వీర ప్రసాద్ ఆలయ పూజారి అనంతాచార్యులు ఏ ఈ ఓ శ్రీనివాసరావు నంబూరి వేంకటేశ్వర రావు దంపతులు వేద పండితులు భక్తులు పాల్గొన్నారు.



# భాగ్యమ్మకు నివాళి

**ఏన్కూరు, ఆగస్ట్ 21(విజయం న్యూస్):**

మండల పరిధిలోని టిఎల్ పేట గ్రామానికి చెందిన చింతనబోయిన భాగ్యమ్మకు ఆదివారం పలువురు నాయకులు నివాళులు అర్పించారు. ఇటీవలనే భాగ్యమ్మ అనారోగ్యంతో మృతిచెందింది. ఏన్కూరు సొసైటీ అధ్యక్షుడు శెట్టిపల్లి వెంకటేశ్వరరావు తోపాటు పలువురు భాగ్యమ్మ చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళులు అర్పించారు. ఈ కార్యక్రమంలో శెట్టిపల్లి వెంకటేశ్వరరావు తోపాటు వైస్ ఎంపీపీ పాశం శ్రీనివాసరావు, సిహెచ్ సీతారాములు, పాశం వెంకటేశ్వర్లు, బండారు అప్పారావు, లక్ష్మణరావు తదితరులు పాల్గొన్నారు.

# ఎంపీపీ బోడ మంగీలాల్ ఆధ్వర్యంలో హరితహారం

**తిరుమలాయపాలెం ఆగస్టు 21 (విజయం న్యూస్)**



తిరుమలాయపాలెం మండల పరిధిలోని పలు గ్రామాల్లో హరితహార కార్యక్రమం చేపట్టారు దేశంలోనే ప్రతిష్టాత్మకం తెలంగాణ ప్రభుత్వం వజ్రోత్సవ వేడుకలో భాగంగా హరితహారం కార్యక్రమాన్ని నిర్వహించారు పర్యావరణనికి చెట్లే మూలాధారం అని,రాజారాం,పైనంపల్లి,జూపేడ,బచ్చోడుతండా,సుబ్లేడు గ్రామాలలో మొక్కలను నాటినారు,తెలంగాణ హరితహారం కార్యక్రమం ఆదివారం మండలంలోని పలు గ్రామాల్లో స్వతంత్ర్య వజ్రోత్సవ వేడుకల సందర్భంగా వనమహొత్సవం కార్యక్రమాన్నీ నిర్వహించారు ఈ సందర్భంగాఎంపీపీ బోడ మంగీలాల్ మాట్లాడుతూ పర్యావరణ పరిరక్షణకు చెట్లే మూలాధారం అని చెట్లను పెంచి ప్రాణవాయువును పంచాలన్నారు గత రెండు వారాలుగా తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వ పిలుపుమేరకు తిరుమలాయపాలెం మండలంలో 75వ స్వాతంత్ర దినోత్సవం సందర్భంగా వజ్రోత్సవ వేడుకలు ఘనంగా నిర్వహించామన్నారు చెట్లను నాటడమే కాకుండా వాటిని సంరక్షణ చేయాలని ఇది సమాజంలో మన అందరి బాధ్యత అన్నారు మండల పరిధిలో రికార్డు స్థాయిలో మొక్కలు నాటి సంరక్షించి హరిత తిరుమలాయపాలెం గా పేరు సాధించాలన్నారు ఈ కార్యక్రమంలో ఎంపిడిఓ జయరాం నాయక్,ఎపిఓ నర్సింహారావు, సెక్రెటరీ రాజ్ కుమార్, ఎంపీటీసీ పోగుల కర్ణ, సర్పంచ్ పొలేపొంగు సంజీవయ్య పలు గ్రామాల సర్పంచ్ లు,సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.






# తమ్మినేని కృష్ణయ్య కుటుంబాన్ని పరామర్శించిన ఎమ్మెల్యే కందాళ

**- చిత్రపటానికి పూలమాలలు వేసినివాళ్లు**

**- నియోజకవర్గంలో ముమ్మరంగా పర్యటించిన ఎమ్మెల్యే**



**కూసుమంచి, ఆగస్టు 21(విజయం న్యూస్)**

ఖమ్మం రూరల్ మండలం తెల్దారుపల్లి గ్రామానికి చెందిన తమ్మినేని కృష్ణయ్య హత్య జరిగిన విషయం తెలిసిందే. ఈ మేరకు పాలేరు ఎమ్మెల్యే కందాళ ఉపేందర్ రెడ్డి ఆదివారం ఆయన స్వగ్రామమైన తెల్దారుపల్లి గ్రామంలోని తమ్మినేని క్రిష్ణయ్య ఇంటికి వెళ్లి కుటుంబాన్ని పరామర్శించారు. చిత్రపటానికి పూలువేసి,వారి కుటుంబ సభ్యులకు ప్రగాఢ సానుభూతిని తెలిపి,వారి సతీమణి మంగతాయి,కుమార్తె నాగండ్ల రజిత,కుమారుడు నవీన్ ని ఓదార్చి మనోధైర్యాన్ని కల్పించారు. కష్టాల్లో అండగా ఉంటామని భరోసానిచ్చారు.

కూసుమంచి మండలం దుబ్బ తండాలో ఇటీవల మృతి చెందిన గుగులోత్ లచ్చు నాయక్ కుటుంబాన్ని ఎమ్మెల్యే పరామర్శించారు. ఆయన చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళ్లు అర్పించారు. ఆయన కుటుంబానికి రూ.పదివేలను ఆర్థిక సహాయాన్ని అందించారు.

కూసుమంచి మండలం మంగల్ తండాలో ఇటీవల పంటపొలంలో ట్రాక్టర్ బోల్తాపడి మృతి చెందిన గుగులోత్ హనుమంత్ చిత్రపటానికి పూలువేసి,వారి కుటుంబ సభ్యులను ఓదార్చి భరోసా కల్పించారు. వారి కుటుంబానికి రూ.10,000అర్ధిక సహాయాన్ని అందించారు.



టీవల మరణించిన గడ్డం సుశీలమ్మ చిత్రపటానికి పూలువేసి,వారి కుటుంబ సభ్యులకు ప్రగాఢ సానుభూతిని తెలిపి వారికి రూ.10వేలను ఆర్థిక సహాయాన్ని అందించారు.

ఆగ్రోస్ రైతు సేవ కేంద్రాన్ని ప్రారంభించిన ఎమ్మెల్యే కందాల

పాలేరు నియోజకవర్గం కూసుమంచి మండల కేంద్రంలో ఆదివారం ఆగ్రోస్ రైతు సేవా కేంద్రాన్ని పాలేరు నియోజకవర్గ ఎమ్మెల్యే కందాల ఉపేందర్ రెడ్డి ప్రారంభించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ రైతులకు సబ్సిడీ ద్వారా అన్ని రకాల విత్తనాలు, పురుగుల మందులు, వ్యవసాయ పనిముట్లు రైతులకు, సబ్సిడీపై అందించడం జరుగుతుందన్నారు. రైతులకు ఎరువుల కొరత లేకుండా ఉండేందుకు ఆగ్రోస్ రైతు సేవా కేంద్రాన్ని ఏర్పాటు చేస్తున్నట్లు ఆయన తెలిపారు. రైతు సేవా కేంద్రం ద్వారా మెరుగైన సేవలను అందిస్తూ, రైతుల నమ్మకాన్ని పెంచేలా నిర్వాహకులు వ్యాపారం కొనసాగించాలని ఎమ్మెల్యే కందాల ఉపేందర్ రెడ్డి పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో ఎంపీపీ బానోతు శ్రీనివాస్ నాయక్, డిసిసిబి డైరెక్టర్ ఐ.శేఖర్, ఏడిఏ విజయచంద్ర, నిర్వాహకులు హరీష్ రావు, రైతులు తదితరులు, పాల్గొన్నారు.

నూతన దంపతులను ఆశీర్వదించిన ఎమ్మెల్యే

కూసుమంచి మండలం సంధ్య తండాలో బాణోత్ బొంగా నాయక్-పద్మ కుమారుడి వివాహం ఇటీవల జరిగినందున దంపతులు రాంమోహన్-చందనని ఎమ్మెల్యే కందాళ ఉపేందర్ రెడ్డి ఆశీర్వదించారు.

తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా నిర్వహిస్తున్న స్వతంత్ర భారత వజ్రోత్సవ ద్వీసప్తాహం కార్యక్రమంలో భాగంగా కూసుమంచి



మండలం నాయకన్ గూడెం గ్రామంలో హరితహారం కార్యక్రమంలో పాల్గొన్న పాలేరు శాసనసభ్యులు కందాళ ఉపేందర్ రెడ్డి.అనంతరం ఇటీవల ప్రమాదవశాత్తు బైక్ మీద నుంచి క్రిందపడిన వీరారెడ్డి గారిని పరామర్శించి,వారి ఆరోగ్య స్థితిగతులను అడిగి తెలుసుకున్నారు.

నూతన దంపతులు మందుల వీరబాబు-శీరిష ని ఆశీర్వదించారు.

కూసుమంచి మండలం రాజుపేట బజార్ గ్రామంలో మోడేపు శ్రీనివాస్-సీతమ్మ కుమారుని వివాహానికి హాజరై,వధూవరులు సాయి ప్రసాద్-త్రివేణిని ఆశీర్వదించిన ఎమ్మెల్యే కందాళ ఉపేందర్ రెడ్డి, కూసుమంచి మండలం నాయకన్ గూడెం గ్రామంలో రాజుపేట బజార్ గ్రామానికి చెందిన మోదుగు వీరబాబు దళిత బంధు పథకం ద్వారా లబ్ధి పొందిన కిరాణాం జనరల్ స్టోర్ ఆ లబ్ధిదారునితో పాలేరు శాసనసభ్యులు కందాళ ఉపేందర్ రెడ్డి ప్రారంభించారు. ఈ కార్యక్రమంలో ఎంపీపీలు బానోతు శ్రీనివాస్ నాయక్, బెల్లం ఉమా, జడ్పీటీసీ ప్రసాద్, డీసీసీబీ డైరెక్టర్ ఐ.శేఖర్, మండల పార్టీ అధ్యక్షులు వేముల వీరయ్య, బెల్లంవేణు, ఉన్నంబ్రహ్మయ్య తదితరులు హాజరైయ్యారు.

# నేటి నుండి ఉద్యమకారుల పోస్టుకార్డు ఉద్యమం మొదలు

**ఖమ్మం, ఆగస్టు 21(విజయంన్యూస్)**



ఉమ్మడి ఖమ్మం జిల్లాలో ఉన్న తొలిదశ మలిదశ ఉద్యమ కారులు నేటి నుండి ఆగస్టు ముప్పై ఒకటి వరకు పది వేల కోట్లతో తెలంగాణ ఉద్యమ కారుల సంక్షేమ బోర్డు ఏర్పాటు కొరకు యాభై పైసల పోస్ట్ కార్డు ద్వారా తెలంగాణ రాష్ట్ర ముఖ్యమంత్రి కేసీఆర్ గారికి వినబడేలా, కనబడేలా తెలిసే విధంగా ప్రతి జిల్లాలో, మండలాల్లో మరియు నియోజకవర్గాల్లో ఉన్న పోస్టాఫీసులో లేఖ రాసి పంపించాలని విజ్ఞప్తి చేశారు. ఆదివారం నాడు అమరవీరుల స్థూపం దగ్గర ఉద్యమకారులంతా ఏకమయి ఉత్తరాలు రాసి శ్రీనివాస్ థియేటర్ దగ్గర ఉన్న పోస్టాఫీసు బాక్స్ లో వేశారు. ఈ కార్యక్రమంలో డాక్టర్ కెవి కృష్ణారావు, పాలకుర్తి కృష్ణ , రైస్ అన్వర్, దోకుపర్తి సుబ్బారావు, ములక సురేష్, మంచికంటి నరేష్, పద్మాచారి, లింగనబోయిన సతీష్, అజీమ్, మందడపు శంకర్, గొట్టిపర్తి శ్రీనివాస్, యలమందుల జగదీశ్, శ్రీనివాస్ నాయక్, తెలంగాణ శ్రీనివాస్, తీగల సతీష్, అశోక్ సింగ్, బురాన్, అసిఫ్, రహీమ్, కాశీమ్, కొండ్రు రజినీకాంత్, మోదుగు ఆశీర్వాదం, శ్రీనివాస్ రెడ్డి, నాగుల్ మీరా, జావిద్ తదితరులు పాల్గొన్నారు.



# కొడవటి పురుషోత్తం మరణం మాకు చాలా బాధాకరం

**పరామర్శించిన కల్లూరు రియల్ ఎస్టేట్..సంఘం**

**కల్లూరు ఆగస్టు21(విజయం న్యూస్)**

మండల పరిధిలోని చెన్నూరు గ్రామానికి చెందిన రియలెస్టేట్ అసోసియేషన్ సభ్యులు కొడవటి పురుషోత్తంఏపుల్లారావు మరణం భాధకారమని కల్లూరు మండల రియలెస్టేట్ అసోసియేషన్ అధ్యక్షులు ఉయ్యూరు రఘుపతి రెడ్డి అన్నారు.ఆదివారం నాడు ఉయ్యూరు రఘుపతి రెడ్డి ఆధ్వర్యంలో అసోసియేషన్ సభ్యులు కొడవటి పురుషోత్తం ఇంటికి వెళ్లి వారి కుమారుడు,వారి సతీమణి నిపరామర్శించారు, ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ! తమ అసోసియేషన్ లో ఒక కుటుంభ సభ్యుడిని కోల్పోవడం నిజంగా చాలా బాధాకరమని,నిజంగా ఇప్పటికి పురుషోత్తం మరణాన్ని తాము తట్టుకోలేక పోతున్నామని విచారం వ్యక్తం చేశారు. కల్లూరు మండల రియలెస్టేట్ అసోసియేషన్ తరుపున కొడవటి పురుషోత్తం కుటుంభానికి తాము ఎల్లప్పుడూ అండగా ఉంటామని భరో సా కల్పించారు. కార్యక్రమంలో కల్లూరు మండల రియలెస్టేట్ అసోసియేషన్ అధ్యక్షు లు ఉయ్యూరు రఘుపతి రెడ్డి, ప్రధాన కార్య దర్శి కాటినేని శ్రీనివాసరావు,ఉపాధ్యక్షుడు సరాబు వెంకటేశ్వరరావు, కోశాధికారి బయ్యా రపు నరేంద్ర, గౌరవ సలహా దారులు కట్టా ఆర్లప్ప, భూక్య వెంకటేశ్వరరావు, పగడాల లచ్చిరెడ్డి, దొడ్డపునేని శ్రీనివాసరావు,టైలర్ ప్రసాద్, తదితరులు పాల్గొన్నారు.

# దేశ ప్రగతిలో జర్నలిస్టుల కీలక పాత్ర...

## టిడబ్ల్యూజేఎఫ్ రాష్ట్ర కౌన్సిల్ సభ్యులు కే. అనిల్ రెడ్డి

**చంద్రుగొండ ఆగస్టు 21 (విజయం న్యూస్):**

జర్నలిస్టులు వృత్తి ధర్మాన్ని పాటిస్తూ సమాజంలో నెలకొన్న ప్రజా సమస్యలపై కలం తో పోరాటం చేయాలని (టి డబ్ల్యూ జే ఎఫ్) రాష్ట్ర కౌన్సిల్ సభ్యులు కే.అనిల్ రెడ్డి పిలుపునిచ్చారు. ఆదివారం స్థానిక భాస్కర్ ఫంక్షన్ హాల్ నందు జరిగిన అశ్వరావుపేట నియోజకవర్గ టి డబ్ల్యూ జే ఎఫ్ ప్రథమ మహాసభలో ఆయన ముఖ్య అతిథిగా పాల్గొని ప్రసంగించారు.



జర్నలిజం పై ఉన్న నమ్మకంతో, ప్రేమతో ఈ వృత్తిలోకి వచ్చినవారు దీర్ఘకాలం కొనసాగుతారని, సంపాదించుకోవడానికి వచ్చిన ఎక్కువ కాలం నిలువలేరున్నారు. జర్నలిస్టుల హక్కులకోసం సంఘం నిరంతరం పనిచేస్తుందని, జర్నలిస్టుల కు ఇండ్లు, ఇండ్ల స్థలాలు ప్రభుత్వం మంజూరు చేయాలని, ప్రతి ఒక్కరికీ హెల్త్ కార్డులు ఇవ్వాలన్నారు. కలం పట్టిన ప్రతి విలేఖరికి అక్రిడేషన్ కార్డులు, బస్ పాస్ లు ఇవ్వాలన్నారు. అనంతరం నియోజకవర్గ కమిటీ ని ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు. టి డబ్ల్యూ జే ఎఫ్ అశ్వరావుపేట నియోజకవర్గ అధ్యక్షునిగా మట్లకుంట చంద్రశేఖర్, ప్రధాన కార్యదర్శి గా కుంజా వెంకటేష్, ఉపాధ్యక్షులుగా ఎండి పాషా, శివకుమార్ లు, గౌరవ అధ్యక్షులుగా సయ్యద్ రబ్బానీ, సహాయ కార్యదర్శిలుగా పువ్వాల శ్రీనివాస్, కృష్ణ ప్రసాద్, కోశాధికారిగా ఆకుల శివ, సభ్యులుగా కురం సురేష్, చెన్నారావు, కుక్క మూడి దినేష్, సోమనపల్లి వెంకటేశ్వర్లు,సవడం వెంకటేశ్వర్లు ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు. కార్యక్రమంలో టి డబ్ల్యూ జే ఎఫ్ రాష్ట్ర కౌన్సిల్ సభ్యులు రామిశెట్టి సైదయ్య, మడిపల్లి వెంకటేశ్వరరావు, జిల్లా అధ్యక్షులు పూదోట సూరిబాబు, ప్రధాన కార్యదర్శి జి వెంకటేశ్వర్లు, మునగాల వెంకట కోట చారి, రవికుమార్, రమేష్, హరి నాగ వర్మ, బొగ్గుల శివనాగిరెడ్డి, సంపత్ రెడ్డి, నెరేళ్ల కుంట సుధాకర్ రావు, ఉప్పుతల ఏడుకొండలు, ఎస్కే జాఫర్, పుల్లారావు తదితరులు పాల్గొన్నారు

VTV Vijayam TV

జిల్లా స్టాఫర్లు.. నియోజకవర్గ ఇన్‌చార్జ్‌లు కావలెను

వేగవంతమైన మీడియా ..నిజాయితీ కలిగిన మీడియా కావాలని జనం కోరుకుంటున్నారు. అలాంటి ఆలోచనతోనే జనం కోసం.. నిజం కోసం..
ప్రతి వార్త ప్రజల కోసం అనే ట్యాగ్‌లైన్‌తో జనం ముందుకు వచ్చిన మా విజయం తెలుగు టీవీ , యూట్యూబ్ చానల్ కు ప్రారంభించిన
అతి కొద్దిరోజుల్లోనే అత్యధిక ప్రజాదరణ పొందింది. అలాంటి దమ్మున్న మీడియాలో పనిచేసేందుకు తెలంగాణ, ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర రాష్ట్రాల నుంచి
జిల్లా స్టాఫర్లు, నియోజకవర్గ ఇన్‌చార్జ్‌లు కావలెను. ఎటువంటి టార్గెట్‌లు లేవు
ఆసక్తి కలిగిన వారు మీ రెజ్యూమెను hanumananjaiah@gmail.com పంపించగలరు.

విజయం టీవీ తెలుగు న్యూస్ చానల్

# సూత్రదారులేవ్వరు..? పాత్రదారులేవ్వరు..?

(మొదటిపేజీ తరువాయి..)

పోలీసులు కూడా ఈ విషయంపై ఎక్కడ స్పష్టతనివ్వలేదు.. పైగా నిందితులను రాత్రి సమయంలో కోర్టులో జడ్జి ముందు ప్రవేశపెట్టి రిమాండ్ చూపించారు. కానీ ప్రజల మదిలో నిలిచి ఈ ప్రశ్నకు సమాధానం ఎవరు చెప్పాలి...?ఎఫ్ఐఆర్ లో ఏ1గా నమోదు చేసిన పోలీసులు రిమాండ్ రిపోర్టులో పేరు లేకపోవడంపై పలు సందేహాలు నెలకొన్నాయి.. అసలు ఈ హత్య కేసు విషయంలో సూత్రదారులేవ్వరు..పాత్రదారులేవ్వరు..? కక్ష్యలేవరివి.. బలైందేవ్వరు..? ఎవరి కోసం హత్య జరిగింది..? ఎవరిని ఉద్దరించేందుకు హత్యచేశారు..? ఇవ్వన్ని తెలుసుకోవాలంటే ఈ వార్తను చదవాల్సిందే..?

ఖమ్మం జిల్లా, ఖమ్మం రూరల్ మండలం, తెల్దారుపల్లి గ్రామంలో స్వాతంత్ర్యదినోత్సవం ఆగస్టు 15న ఉదయం 11గంటలకు హత్య జరిగింది. అధికార పార్టీకి చెందిన మాజీ మంత్రి తుమ్మల నాగేశ్వరరావు ప్రధాన అనుచరుడు, సోసైటీ డైరెక్టర్ తమ్మినేని క్రిష్ణయ్యను దుండగులు అతికిరాతకంగా హత్య చేసిన పరిస్థితి. జెండా పండుగ రోజున పక్కా ప్రణాళికతో 8మంది దుండగులు వేటకత్తులతో దాడికి పాల్పడి హత్య చేశారు. ఈ హత్య రాష్ట్రంలోనే సంచలనంగా మారింది. రాష్ట్రంలోనే తిరుగులేని శక్తిగా ఉన్న అధికార టీఆర్ఎస్ పార్టీకి చెందిన తమ్మినేని కృష్ణయ్యను సీపీఎం పార్టీకి చెందిన కొంత మంది కార్యకర్తలు పట్టపగలు ప్రజలు తిరుగుతున్నసమయంలో అతికీరాతకంగా హత్య చేశారు. దీంతో ఒక్కసారిగా ఖమ్మం జిల్లా ఉలిక్కిపడింది.. రాజకీయ నాయకులు దిగ్ర్భాంతికి గురైయ్యారు.. అయితే ఈ హత్య విషయంలో స్థానికులు ఆగ్రహించారు. వారి ఆగ్రహం కట్టలు తెంచుకుంది.. హత్యకు కారణం తమ్మినేని కోటేశ్వరరావు అంటూ ఆయన ఇంటిని, ప్యాక్టరీని, గ్రానైట్ క్వారీని ధ్వంసం చేశారు. దాడి చేసి హత్య చేసిన కొంత మంది వ్యక్తుల ఇండ్లపై దాడులు చేసి ధ్వంసం చేశారు. జేసీబీని తగలబెట్టారు. ఆయన వల్లనే ఈ హత్య జరిగిందని ఊరి గ్రామస్థులందరు ఆరోపించారు. కుటుంబ సభ్యులు కూడా బహిరంగంగానే వాళ్ల పేర్లు బయటపెట్టారు. ఈ మేరకు తమ్మినేని కృష్ణయ్య కుమారుడు నవీన్ ఖమ్మం రూరల్ పోలీస్ స్టేషన్ లో తమ్మినేని కోటేశ్వరరావుతో పాటు జక్కంపూడి క్రిష్ణ, బోడపట్ల శ్రీనివాస్, గజ్జిక్రిష్ణ, ఎస్ కె.రంజాన్, నూకల లింగయ్య, నాగేశ్వరరావు తదితర పలువురి పేర్లతో కూడిన లేఖతో ఫిర్యాదు చేశారు. ఈ మేరకు ఖమ్మం



రూరల్ పోలీసులు కూడా ఏ1గా తమ్మినేని కోటేశ్వరరావు, ఏ2గా ఎస్.కె రంజాన్, ఏ3గా జక్కంపూడి క్రిష్ణ, ఏ4గా గజ్జి క్రిష్ణ, ఏ5గా నూకల లింగయ్య, ఏ6గా బండ నాగేశ్వరరావు, ఏ7గా బోడపట్ల శ్రీను, ఏ8గా ఎల్లంపల్లి నాగయ్య పేర్ల పై పలు సెక్షన్లతో కేసు నమోదు చేశారు. అయితే.. ఆ తరువాత జరిగిన రిమాండ్ లో మాత్రం సంచలనంగా కొన్ని పేర్లు తెరమీదకు వచ్చాయి.. కొన్ని

### పేర్లు అసలు లేకుండా పోయాయి..

ఏ1గా బోడపట్ల శ్రీనివాస్, ఏ2గా గజ్జిక్రిష్ణ, ఏ3గా నూకల మల్లయ్య, ఏ4గా బండారు నాగేశ్వరరావు, ఏ5గా కన్నెకంటి నవీన్, ఏ6గా జక్కంపూడి క్రిష్ణ, ఏ7గా మల్లారపు లక్ష్మయ్య, ఏ8గా ఎస్.కె రంజాన్ పేర్లను నమోదు చేశారు. ఏ1 నుంచి ఏ4 వరకు ఉన్న నిందితులు హత్య చేశారని, ఏ5 నుంచి ఏ8 వరకు ఉన్న వారు హత్య చేసేవారికి సహాకరించారని రిమాండ్ రిపోర్టులో పోలీసులు స్పష్టంగా నమోదు చేశారు. అయితే ఇందులో అశ్చర్యకరమైన విషయమేమిటంటే కుటుంబ సభ్యులు, గ్రామస్థులు, ప్రత్యక్ష సాక్షి చెప్పిన ఆ రెండు పేర్లను మాత్రం రిమాండ్ రిపోర్టు నుంచి తొలగించారు. ఎందుకంటే ఆ హత్య విషయంలో వారి పాత్ర లేదని పోలీసులు స్పష్టంగా తెల్చేశారు. కానీ అందులో రిమాండ్ రిపోర్టులో లేని వారు కొంత మందిపై అనుమానాలతో విచారణ చేస్తున్నామని తెలిపారు. దీంతో పోలీసులు వ్యవహార శైలిపై ప్రజలు బిన్నాభిప్రాయాలు వ్యక్తం చేస్తున్నారు. అనేక మీడియాలో ఈ అంశంపై వరస కథనాలు వస్తున్న పరిస్థితి ఉంది. సోషల్ మీడియాలో రిమాండ్ రిపోర్టు పై ప్రశ్నల వర్షం కురిపిస్తున్నారు.

### సూత్రదారులేవ్వరు..? పాత్రదారులేవ్వరు..?

తమ్మినేని కృష్ణయ్య హత్య కేసు పెద్ద సంచలనంగా మారింది. పోలీసులకే ఇది సవాల్ గా మారింది. అయినప్పటికి పోలీసులు పలువరు నిందితులను అరెస్టు చేసి రిమాండ్ కు తరలించారు. అయితే ఈ హత్య జరగడానికి గల కారణాలను పరిశీలిస్తే అసలు సూత్రదారుల విషయంలో కొంత జాప్యత జరిగిందని పలువురు ఆరోపిస్తున్నారు. 1969నుంచి తెల్దారుపల్లి 'రక్త చరిత్ర' సినిమాను తలపిస్తోంది. పార్టీల మధ్య వైరం పెరిగింది. జెండా పాతితే జీవం తీసేస్తున్న పరిస్థితి ఆ గ్రామంలో చోటు చేసుకుంది. 1969, 1970లో ప్రారంభమైన హత్యప్రయత్నాలు ఇప్పటికి 5 హత్యలుగా, మూడు హత్యయత్నాలుగా మారిపోయింది. కాంగ్రెస్ పార్టీ నాయకులు సీపీఎం పార్టీ రాష్ట్ర కార్యదర్శి తమ్మినేని వీరభద్రం తండ్రి సుబ్బయ్యపై 1969,1970లో రెండు సార్లు హత్యయత్నం చేయగా, సుబ్బయ్య కోమాలకి వెళ్లిన పరిస్థితి నెలకొంది. ఆ తరువాత 1971లో కాంగ్రెస్ నేత గొల్ల చంద్రయ్య హత్య, 1972లో మరోసారి కాంగ్రెస్ నేత హత్య గజ్జి చంద్రయ్య హత్య జరిగింది. దీంతో ఆగ్రఆవేశంతో ఉన్న కాంగ్రెస్ నాయకులు 1974లో సీపీఎం నేత తమ్మినేని సుబ్బయ్య ముఖ్యఅనుచరుడు



ఎర్రబిక్షం హత్య, 1974లో కాంగ్రెస్ నేత వెగనాటి రంగయ్యపై హత్యాయత్నం జరిగింది. ఆ తరువాత 2002లో టీడీపీ జెండా ఎగరేశారని వెగనాటి వెంకయ్య అనే పట్వారిని సీపీఎం పార్టీ నాయకులు హత్యచేశారు. ఆ తరువాత 2022,ఆగస్టు 15న టీఆర్ఎస్ నేత తమ్మినేని కృష్ణయ్యను హత్య చేశారు. ఇక్కడ జరిగిన హత్యలు, హత్యాయత్నాలు అన్ని రాజకీయ కోణంలో జరిగినవే.. ఏ ఒక్కటి వ్యక్తిగతం కోసమే, భూ తగదాలు, డబ్బుల పంచాయతీల విషయంలో జరిగిన హత్యలు కావు. రాజకీయ పెద్దల కోసం చేసిన హత్యలు మాత్రమే అంటూ గ్రామస్థులు చెబుతున్నారు. తమ్మినేని కృష్ణయ్య పై జరిగిన హత్య కూడా అదే. పెద్దల కోసం కొందరు చిన్నవ్యక్తులు టీఆర్ఎస్ పార్టీ అగ్రనేతను హత్య చేశారు. అందులో సూత్రదారులేవ్వరో కుటుంబ సభ్యులు, గ్రామస్థులు చెబుతూనే ఉన్నారు.. సూత్రదారులు చెబితే, పాత్రదారులు పాత్రపోషించి హత్యచేశారని కూడా స్పష్టంగా ఆరోపిస్తున్నారు. కానీ పోలీసులు విచారణలో మాత్రం సూత్రదారులు ఆ నలుగురు.. పాత్రదారులు ఈ నలుగురు అంటూ తెల్చేశారు.. ఒక విషయం ఎమిటంటే.. పార్టీ కోసం ప్రాణాలిచ్చే వారు ఈ ఎనిమిది మంది.. కానీ ప్రాణాలు తీసే పరిస్థితి ఎందుకు వచ్చిందనేది మరో ప్రశ్న.. రాజకీయంగా బడా నాయకులు అయ్యే చాన్స్ వాళ్లకు ఉందా..? అస్తితగాదాలు ఉన్నాయా..? ఆ ఎనిమిది మందిలో ఎవరికైనా రాజకీయ పదవులు వస్తుంటే తమ్మినేని కృష్ణయ్య అడ్డంపడ్డారా..? అంటే అది లేదు. కేవలం సూత్రదారుల కోసం పాత్రపోషించి బలైయ్యారని రాజకీయ విశ్లేషకులు స్పష్టంగా విశ్లేషిస్తున్నారు.

### పోలీసుల తీరుపై ప్రశ్నించిన ప్రజాపంథ పార్టీ

ఖమ్మం రూరల్ మండలం తెల్దారుపల్లి గ్రామంలో జరిగిన హత్య కచ్చితంగా రాజకీయ కోణంలో జరిగిందని, రాజకీయ ఎదుగుదలను ఓర్వలేని అగ్రనాయకులు ఈ హత్య చేయించారని, కానీ పోలీసులు కేసు నమోదు చేసే విషయంలో తప్పుడు కేసులు పెడుతున్నారని, దీనిని తీవ్రంగా ఖండిస్తున్నామని సీపీఐఎంఎల్ న్యూడెమోక్రసీ పార్టీ రాష్ట్ర కార్యదర్శి పోటు రంగారావు విలేకర్ల సమావేశంలో స్పష్టం చేశారు. ఖమ్మం రూరల్ పోలీసులు టీఆర్ఎస్ పార్టీ నాయకులకు సేవకులుగా మారిపోయారి, గులాబీ వనానికి కాపలదారులైయ్యారని పోటు రంగారావు ఆరోపించారు. మాజీ మంత్రి ముఖ్య అనుచరుడిని హత్య చేసిన కేసు విషయంలో పోలీసులు వక్రబుద్ధి చూపించడం సరైంది కాదని, అసలు నేరస్థులు, సూత్రదారులు వేరే ఉన్నారని వారిపై కేసు నమోదు చేయకపోవడంపై ఆరోపణలు వస్తున్నాయని తెలిపారు. పోలీసులు సమాజానికి సేవకులుగా ప్రజలకు రక్షకభటులుగా ఉండాలని, హత్యలు చేసే నాయకులకు రక్షకభటులుగా ఉండకూడదని ఆరోపించారు. అయితే ఖమ్మం జిల్లాలో ఇలాంటి రాజకీయ హత్యలకు పుల్ స్టాఫ్ పెట్టాలని ప్రజలు కోరుతున్నారు. పకడ్బందిగా ఇంటిలిజెన్సీ వ్యవస్థను మెరుగుపర్చుకుని ఏ గ్రామంలో ఎలాంటి కక్ష్యపూరిత వాతావరణం ఉందో తెలుసుకుని ముందస్తుగానే చర్యలు తీసుకుంటే బాగుంటుందని పలువురు అభిప్రాయపడుతున్నారు. తద్వారా ఎలాంటి రాజకీయ హత్యలుజరిగే అవకాశం లేదని పలువురు భావిస్తున్నారు. చూద్దాం పోలీసులు రాబోయే రోజుల్లో ఇలాంటి జరగకుండా ఎలాంటి చర్యలు తీసుకుంటారో..?

## భారత స్వాతంత్ర్య వజ్రోత్సవ వేడుకల్లో హరితహారం కార్యక్రమం

**అశ్వాపురం, ఆగస్టు 21(విజయం న్యూస్)**

మొండికుంట గ్రామ పంచాయతీ లో 75 వ స్వాతంత్ర్య వజ్రోత్సవాల్లో భాగంగా సర్పంచ్ మర్రి మల్లారెడ్డి ఆధ్వర్యంలో మొండికుంట క్రీడా ప్రాంగణం లో విరివిగా మొక్కలు నాటారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ప్రతి ఒక్కరూ విరివిగా స్వాతంత్ర్య స్ఫూర్తితో మొక్కలు నాటి వాటిని సంరక్షించాలన్నారు. ఈ కార్యక్రమం లో నరేష్, పంచాయతీ కార్యదర్శి సైధులు, ఫీల్డ్ అసిస్టెంట్ భాస్కర్, గ్రామపంచాయతీ సిబ్బంది పాల్గొన్నారు. అశ్వాపురం మండల కేంద్రంలో స్వాతంత్ర్య వజ్రోత్సవ వేడుకల్లో భాగంగా సర్పంచ్ బానోత్ శారద ఆధ్వర్యంలో పెట్రోలు బంకు ప్రాంతంలో మెయిన్ రోడ్డుకు ఇరుపక్కల విరివిగా మొక్కలు నాటారు. ఈ కార్యక్రమంలో గ్రామపంచాయతీ సిబ్బంది పాల్గొన్నారు.



## భారత స్వాతంత్ర్య వజ్రోత్సవ ముగింపు వేడుకల్లో ప్రజా ప్రతినిధులు పాల్గొన్నాలని పిలుపు

**అశ్వాపురం, ఆగస్టు 21 (విజయం న్యూస్)**

జిల్లా కలెక్టర్ అనుదీప్ ఆదేశాల మేరకు రాష్ట్ర ప్రభుత్వ ఆధ్వర్యంలో హైదరాబాద్ లోని లాల్ బహదూర్ స్టేడియంలో నిర్వహించు 75 వ స్వాతంత్ర్య దినోత్సవ వజ్రోత్సవాల ముగింపు కార్యక్రమానికి మండలం లోని ప్రజా ప్రతినిధులు అందరూ పాల్గొనాలని అశ్వాపురం తాసిల్దార్ సురేష్ కుమార్ ఆదివారం పత్రిక ముఖంగా తెలిపారు. అశ్వాపురం మండలం లోని ఎంపీపీ, జడ్పిటిసి, పిఎసిఎస్ అధ్యక్షులు, జిల్లా కో-ఆప్షన్ సభ్యులు ,జిల్లా రైతు బందు సభ్యులు హాజరు కావాలన్నారు. వీరి కొరకు ఏర్పాటు చేసిన ఇంద్ర బస్సు మణుగూరు నుండి తెల్లవారు జామున ఉ 4.00 గంటలకు గౌతమీ నగర్ కాలనీ గేటు వద్దకు చేరుకుంటుందని, సకాలంలో అందరూ అక్కడికి చేరుకోవాలని ఆహ్వానం పలికారు.



# పువ్వాడ వివాహ రిసెప్షన్‌కు భారీ ఏర్పాట్లు



## రేపు ఖమ్మంలో ఘనంగా రిసెప్షన్

**ఖమ్మం ప్రతినిధి, ఆగస్టు 21(విజయం న్యూస్)**

రాష్ట్ర రవాణాశాఖ మంత్రి పువ్వాడ అజయ్ కుమార్, వసంతలక్ష్మి దంపతుల తనయుడు నయన్, అపర్ణ వివాహమహోత్సవ వేడుక హైదరాబాద్ లో శనివారం అత్యంత వైభవంగా జరిగింది. ఈ వివాహానికి తెలంగాణ ముఖ్యమంత్రి కేసీఆర్, ఆంధ్రప్రదేశ్ మాజీ ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు, యువనేత మంత్రి కేటీఆర్, మెగాస్టార్ చిరంజీవి దంపతులు, రామోజీరావు, కల్వకుంట్ల కవిత, తెలంగాణ రాష్ట్ర సీఎస్, ఇరు రాష్ట్రాల మంత్రులు, సినీ ప్రముఖులు, ఎమ్మెల్యేలు, ఎమ్మెల్సీలు, ఎంపీలు, మేయర్లు, చైర్మన్లు, ప్రజాప్రతినిధులు, పార్టీ నాయకులు పెద్ద సంఖ్యలో హాజరై నూతన దంపతులను నిండు మనసుతో ఆశీర్వదించారు. ఎంతో వైభోపేతంగా ఈ కల్యాణం జరిగింది.

**23 తారీఖున ఖమ్మంలో ఘనంగా రిసెప్షన్ వేడుకలు:**

రాష్ట్ర రవాణాశాఖ మంత్రి పువ్వాడ అజయ్ కుమార్ సొంత నియోజకవర్గమైన ఖమ్మం నియోజకవర్గంలోనే కుమారుడి రిసెప్షన్ వేడుకలను ఘనంగా నిర్వహించేందుకు అన్ని ఏర్పాట్లు చేస్తున్నారు.



మంగళవారం ఖమ్మం నగరంలోని టేకులపల్లి మమతా సొసైటీ ఓపెన్ ల్యాండ్ లో ఈ రిసెప్షన్ వేడుక అంగరంగ వైభవంగా జరగనుంది. మంత్రి పువ్వాడ అజయ్ కుమార్ కి నియోజకవర్గ ప్రజలు, ఉమ్మడి ఖమ్మం జిల్లా నలుమూలల ప్రజలకు ఉన్న ఆత్మీయతో ఈ రిసెప్షన్ వేడుకకు భారీ ఎత్తున నియోజకవర్గ ప్రజలు తరలిరానున్నారు. నూతన దంపతులను ఆశీర్వదించేందుకు రిసెప్షన్ వేడుకకు రానున్న ఖమ్మం ప్రజానీకానికి స్వాగతం పలికేందుకు మంత్రి పువ్వాడ అజయ్ కుమార్, వారి సతీమణి పువ్వాడ వసంతలక్ష్మీ ఉదయం 10:00 గంటలకే రిసెప్షన్ ప్రాంగణానికి చేరుకోనున్నారు. ఈ కార్యక్రమానికి హాజరు కానున్న ప్రజానీకానికి పేరుపేరునా పలకరించనున్నారు.

**రిసెప్షన్ వచ్చేవారికి ఘనమైన అతిథి మర్యాదలు**

రిసెప్షన్ వేడుకకు హాజరు కానున్న అతిథి మహారాజులకు రుచికరమైన వంటల తోపాటు వారి బాగోగులు దగ్గరుండి చూసుకునేందుకు మంత్రి పువ్వాడ అజయ్ కుమార్ అత్యంత సన్నిహితులు భోజన స్టాల్ పర్యవేక్షణలు నిర్వహించనున్నారు. తన కుమారుడి రిసెప్షన్ వేడుకకు హాజరు కానున్న ప్రజానీకానికి ఏమాత్రం ఇబ్బంది కలగకుండా బాధ్యత వహించాలని ఇప్పటికే 200 మంది తన సన్నిహితులైన



వ్యక్తులకు కీలకమైన బాధ్యతలు అందజేశారు.

# పేదలకు నామ ఆపన్నహస్తం



(మొదటిపేజీ తరువాయి..)

ఆదివారం ఖమ్మంలోని ఎంపీ క్యాంప్ కార్యాలయంలో జరిగిన కార్యక్రమంలో కమలరాజు డీసీసీబీ చైర్మన్ కూరకుల నాగభూషణం, రైతుబంధు జిల్లా కన్వీనర్ నల్లమల వెంకటేశ్వరరావు, మాజీ మేయర్ డాక్టర్ పాపాలాల్ తో కలిసి లబ్ధిదారులకు అందజేశారు. ఈ సందర్భంగా లింగాల కమలరాజు మాట్లాడుతూ ఎంపీ నామ పార్టీలతీతంగా పెద్ద ఎత్తున పేదలను అక్కున చేర్చుకుని, వారిని ఆర్థికంగా ఆదుకుంటున్నారని అన్నారు. ఒకే రోజు ఒక్క మధిర నియోజకవర్గంలోనే 113 మందికి రూ .37.76 లక్షల విలువైన సీఎంఆర్ఎఫ్ చెక్కులు అందజేయడం చరిత్ర అన్నారు. గతంలో సీఎం సహాయ ఫండ్ నుంచి సాయం కావాలంటే ఎంతో కష్టపడాల్సి వచ్చేదని, కానీ నేడు తెలంగాణ ప్రభుత్వం వచ్చిన తర్వాత పరిస్థితి అంతా మారిపోయిందన్నారు. నేడు సీఎం సహాయ నిధి నుంచి పేదలకు పెద్ద ఎత్తున ఆర్థికసాయం అందుతుందని అన్నారు. దరఖాస్తు పెట్టుకున్న ప్రతి ఒక్కరికీ సీఎం కేసీఆర్ సారథ్యంలో ఆర్థిక చేయూతనందిస్తున్నారని అన్నారు . తెలంగాణ వస్తే ఏమి వస్తది అని కొందరు అన్నారు.. ఏమి వస్తదో సీఎం కేసీఆర్ సంక్షేమ పథకాల ద్వారా చేసి చూపించారని అన్నారు. అందుకు ఉదాహరణ సీఎంఆర్ఎఫ్ పథకమేనని అన్నారు . అనారోగ్యంతో బాధపడుతూ చికిత్స చేయించుకోవడానికి ఆర్థిక స్తోమత లేని పేదలందరికీ సీఎం సహాయ నిధి నుంచి పార్టీలతో సంబంధం లేకుండా ఆర్థికసాయం అందజేస్తున్నారని అన్నారు . డీసీసీబీ చైర్మన్ కూరకుల నాగభూషణం మాట్లాడుతూ సీఎం కేసీఆర్ నిర్దేశకత్వంలో పేదల అభ్యున్నతే లక్ష్యంగా గతంలో ఎన్నడూ లేని విధంగా రాష్ట్రంలో సంక్షేమ పథకాలు అమలవుతున్నాయని అన్నారు. ఎంపీ నామ నాగేశ్వరరావు ఖమ్మంలో ప్రత్యేకించి, ఆఫీస్ పెట్టి పేదలను ఆదుకుంటున్నారని అన్నారు. ఇంకా ఈ కార్యక్రమంలో జిల్లా రైతు బంధు కన్వీనర్ నల్లమల వెంకటేశ్వరరావు, ఖమ్మం మాజీ మేయర్ డాక్టర్ పాపాలాల్, డీసీసీబీ చైర్మన్ సతీమణి కూరకుల యాదమ్మ, టెలికాం అడ్వైజరీ కమిటీ సభ్యులు చిత్తారు సింహాద్రి యాదవ్, ముదిగొండ ఎంపీపీ సామినేని



హరిప్రసాద్, చింతకాని జెడ్పీటీసీ పర్సగాని తిరుపతి కిషోర్, చింతకాని మండల ఉపాధ్యక్షులు గురజాల హన్మంతరావు, పొట్ట ప్రసాద్, బోనకల్ మండల పార్టీ అధ్యక్షులు చేబ్రోల్ మల్లిఖార్జునరావు, ఎర్రుపాలెం మండల రైతుబంధు కన్వీనర్ వేమిరెడ్డి బాల రాఘవరెడ్డి , ముదిగొండ ఏఎంసి డైరెక్టర్ బంకా మల్లయ్య, దిశ కమిటీ సభ్యులు చింతచెర్వు లక్ష్మీ, నాయకులు పసుపులేటి వెంకట్, బంధం నాగేశ్వరరావు , తన్నీరు రవికుమార్, కల్యాణపు నాగేశ్వరరావు, బిక్షం, నూతలపాటి వెంకటేశ్వరరావు, వంకాయలపాటి లక్ష్మయ్య , బొర్రా నర్సింహారావు, తమ్మారపు బ్రహ్మం, ఏలూరి హన్మంతరావు, సూర్యదేవర సుధాకర్ ,రావినూతల సర్పంచ్ కొమ్మినేని ఉపేందర్, నామ సేవా సమితి నాయకులు రాజేష్, చీకటి రాంబాబు, కృష్ణ ప్రసాద్, మునిగంటి భార్గవ్, పలు గ్రామాల సర్పంచ్ లు, ఎంపిటిసిలు, పార్టీ గ్రామ శాఖ అధ్యక్షులు పాల్గొన్నారు





## కమాన్ బజార్లో ముత్యాలమ్మ బోనాల జాతర

**ఖమ్మం, ఆగస్టు 21(విజయంన్యూస్)**

శ్రావణ మాసం నాలుగువ ఆదివారం సందర్భంగా ఖమ్మం లోని కమాన్ బజార్ రైల్వేగేటు రోడ్డులో గల ముత్యాలమ్మ తల్లి వద్ద బోనాలు పండుగ అంగరంగ వైభవంగా నిర్వహించి అమ్మవారికి భక్తులు బోనాలు నైవేద్యం సమర్పించారు. ఈ కార్యక్రమంలో కమాన్ బజార్ పెద్దలు మాజీ కాన్సిలర్ ప్రముఖ న్యాయవాది స్వామి రమేష్ అమ్మవారి పూజ కార్యక్రమాలలో పాల్గొన్నారు. ఈనాటి అమ్మవారి బోనాల పండుగలో రంజిత్ నాయక్ పాల్గొని భక్తుల పాలిట కొంగు బంగారంగా భక్తుల కోర్కెలు తీర్చే అమ్మవారికి అభిషేకాలు జరిపించి పూజా కార్యక్రమాలు నిర్వహించారు. అనంతరం వెంకీ స్వామి వారి బృందం సభ్యులందరు ఈ బోనాల పండుగలో బోనాలు ఎత్తుకొని నాట్యం చేసారు. ఈకార్యక్రమంలో హిందూవాహిని ఖమ్మం విభాగ్ ప్రముఖ్ చంద్రశేఖర్, కమాన్ బజార్ ప్రజలు భక్తులు అత్యధిక సంఖ్యలో పాల్గొన్నారు.

## ఓబీసీ కాంగ్రెస్ మండలాధ్యక్షునిగా కుటుంబరావు

**హాజీపూర్ ఆగస్ట్ 21 (విజయం న్యూస్):**



కాంగ్రెస్ పార్టీ ఓబీసీ సెల్ మండల అధ్యక్షునిగా నర్సింగ పూర్ గ్రామానికి చెందిన సాంబారి కుటుంబరావు నియామకం అయ్యారు. ఈ మేరకు ఆదివారం ఏఐసీసీ సభ్యులు మాజీ ఎమ్మెల్సీ ప్రేమ్ సాగర్ రావు, డీసీసీ అధ్యక్షురాలు సురేఖ, ఓబీసీ సెల్ జిల్లా అధ్యక్షులు ఒడ్డె రాజమౌళి లు నియామక పత్రం అందజేశారు. ఈ సందర్భంగా కుటుంబరావు మాట్లాడుతూ నా మీద నమ్మకంతో పదవి అప్పగించినందుకు ప్రేమ్ సాగర్ రావు కృతజ్ఞతలు తెలుపుతు. పార్టీ బలోపేతానికి కృషి చేస్తానని తెలిపారు. ఈ కార్యక్రమంలో అంకం కృష్ణ , రమేష్ నల్ల లక్ష్మణ్, లాగిశెట్టి మనోజ్, పలువురు నాయకులు పాల్గొన్నారు.

## స్వతంత్ర భారత వజ్రోత్సవ మహోత్సవంలో పాలు పంచుకోవడం అదృష్టం

**– జిల్లా కలెక్టర్ భారతి హోళ్ళికేరి**

**మంచిర్యాల ప్రతినిధి ఆగస్ట్ 21 (విజయం న్యూస్):**



ఎందరో మహానుభావుల త్యాగాలు, సమరయోధుల పోరాట ఫలితంగా బ్రిటీష్ నిరంకుశ పాలనను ఎదురించి సాధించుకున్న స్వాతంత్ర్యం సిద్ధించి 75 సంవత్సరాలు పూర్తయిన సందర్భంగా ప్రభుత్వం నిర్వహించిన స్వతంత్ర భారత వజ్రోత్సవ మహోత్సవంలో పాలు పంచుకోవడం ప్రతి ఒక్క భారతీయుడి అదృష్టమని జిల్లా కలెక్టర్ భారతి హోళికేరి అన్నారు. వజ్రోత్సవ వేడుకలలో భాగంగా ప్రభుత్వం రోజువారి చేపట్టిన కార్యక్రమాలలో భాగంగా ఆదివారం నిర్వహించిన వన మహోత్సవంలో పాల్గొని జిల్లాకు కేటాయించిన 50 వేల మొక్కలు నాటే కార్యక్రమంలో మొక్కలు నాటారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ మొదటగా స్వతంత్ర భారత వజ్రోత్సవ వేడుకలలో స్వచ్ఛందంగా పాల్గొని విజయవంతం చేసిన అధికార యంత్రాంగం, ప్రజాప్రతినిధులు, ఉద్యోగులు, యువత, విద్యార్థినీ, విద్యార్థులు, ప్రజలకు కృతజ్ఞతలు తెలిపారు. ప్రభుత్వ ఆదేశాల మేరకు ఈ నెల 8న హైదరాబాద్ , 9వ తేదీ నుండి జిల్లాలో ప్రారంభమైన వేడుకలు విజయవంతమయ్యాయని తెలిపారు. 8వ తేదీన స్వతంత్ర భారత వజ్రోత్సవాల వేడుకల ప్రారంభ కార్యక్రమానికి జిల్లా నుండి జెడ్.పి.టి.సి.లు, ఎం.పి.పి.లు, మున్సిపల్ చైర్మన్లు, రైతుబంధు జిల్లా కో-ఆర్డినేటర్లను హైదరాబాదు ప్రత్యేక వాహనాలలో పంపించడం జరిగిందని, 9వ తేదీ నుండి జిల్లాలోని సినిమా థియేటర్లో గాంధీ సినిమా ప్రదర్శించడం జరిగిందని, అదే రోజు జిల్లాలో 2 లక్షల 42 వేల జాతీయ జెండాలను పంపిణీ చేయడం జరిగిందని తెలిపారు.

# దేశం మనదే..జాతి మనదే..ఎగురుతున్న జెండా మనదే..

**ఖమ్మంప్రతినిధి, ఆగస్టు 21(విజయం న్యూస్):**

**రాష్ట్ర రవాణా శాఖ మంత్రి పువ్వాడ అజయ్ కుమార్ మార్గదర్శనం, జిల్లా కలెక్టర్ వి.పి. గౌతమ్ ల పర్యవేక్షణలో జిల్లాలో రెండు వారాలపాటు నిర్వహించిన స్వతంత్ర భారత వజ్రోత్సవ వేడుకలు ఘనంగా జరిగాయి. పల్లెలు, పట్టణాలు అనే తేడా లేకుండా అన్ని చోట్ల రోజువారి చేపట్టిన కార్యక్రమాలు దేశభక్తి పూరిత వాతావరణంలో భారత స్వాతంత్ర్య పోరాట స్ఫూర్తిని ప్రజలందరిలో మేల్కొలిపేలా సమున్నతంగా, అంగరంగ వైభవంగా జరిగాయి. రాష్ట్ర ప్రభుత్వం, ముఖ్యమంత్రి కే. చంద్రశేఖర్‌రావు ఆదేశాల మేరకు జిల్లాలో ఈ నెల 9 నుంచి 21 వరకు నిర్వహించే 'భారత స్వాతంత్ర్య వజ్రోత్సవ ద్విసప్తాహం' కార్యక్రమాలు జరిగిన తీరును ఒకసారి సింహావలోకనం చేసుకుందాం.**

**ఆగస్టు 09 :** ఇంటింటికీ జాతీయ పతాకాల పంపిణీ ప్రారంభోత్సవం

స్వతంత్ర భారత వజ్రోత్సవములో భాగంగా కలెక్టరేట్ నుండి ఇంటింటికి జాతీయ జెండాల పంపిణీ కార్యక్రమాన్ని జిల్లా ప్రజా పరిషత్ చైర్మన్ లింగాల కమల్ రాజ్, జిల్లా కలెక్టర్ వి.పి. గౌతమ్, పోలీస్ కమీషనర్ విష్ణు ఎస్. వారియర్, నగర మేయర్ పునుకొల్లు నీరజ లు ప్రారంభించారు. అధికారులు, ఇంటింటికి జాతీయ జెండాలను అందేలా ప్రణాళికబద్ధంగా కార్యాచరణ చేసి అమలుచేశారు.



**ఆగస్టు 10 :** వజ్రోత్సవ వన మహోత్సవంలో భాగంగా.. గ్రామ గ్రామాన మొక్కలు నాటడం., ఫ్రీడమ్ పార్కుల ఏర్పాటు

వజ్రోత్సవ మహోత్సవంలో భాగంగా జిల్లాలోని అన్ని పట్టణాలు, గ్రామాలు పార్కులలో మొక్కలు నాటారు. ఈ సందర్భంగా సుడా చైర్మన్ బచ్చు విజయ్ కుమార్, ఖమ్మం మునిసిపల్ కమీషనర్ ఆదర్శ్ సురభిలు లకారం పార్క్, జిల్లా రిజిస్ట్రార్ కార్యాలయాల వద్ద మొక్కలను నాటారు.

**ఆగస్టు 11 :** ఫ్రీడమ్ రన్ నిర్వహణ

వేడుకలను పురస్కరించుకొని జిల్లా కేంద్రంలోని సర్దార్ పటేల్ స్టేడియం నుండి లకారం వరకు రెండు కిలోమీటర్ల మేర వందలాది మందితో ఫ్రీడం రన్ నిర్వహించారు. ఈ కార్యక్రమంలో జిల్లా ప్రజా పరిషత్ లింగాల కమల్ రాజ్, పోలీస్ కమీషనర్ విష్ణు ఎస్. వారియర్, అంతర్జాతీయ అథ్లెట్ పవన్ కుమార్, సుడా చైర్మన్ బచ్చు విజయ్ కుమార్ అదనపు కలెక్టర్లు మొగిలి స్నేహలత, ఎన్. మధుసూదన్, ఖమ్మం మునిసిపల్ కమీషనర్ ఆదర్శ్ సురభి లు పాల్గొన్నారు

**ఆగస్టు 12 :** రాఖీ దినోత్సవం సందర్భంగా వివిధ మీడియా సంస్థల ద్వారా ప్రత్యేక వజ్రోత్సవ కార్యక్రమాల ప్రసారాలకు విజ్ఞప్తి

సమాచార పౌరసంబంధాల శాఖ ఆధ్వర్యంలో ప్రభుత్వం రూపొందించిన దేశభక్తిని పెంపొందించే పలు చిత్రాలు, డాక్యుమెంటరీ లను జిల్లాలోని కేబుల్ స్థానిక ఛానల్లో ప్రసారం చేశారు.

**ఆగస్టు 13 :** విద్యార్థులు, యువకులు, మహిళలు, వివిధ వర్గాల భాగస్వామ్యంతో వజ్రోత్సవ ఫ్రీడమ్ ర్యాలీలు

స్వతంత్ర భారత వజ్రోత్సవాల సందర్భంగా జిల్లా ప్రజాపరిషత్ కూడలి సర్దార్ పటేల్ స్టేడియం వరకు సుమారు 10 వేల మంది విబిన్న వర్గాల ప్రజలు, విద్యార్థిని విద్యార్థులతో భారీ ఫ్రీడం ర్యాలీ నిర్వహించారు.




ఈ సందర్భంగా 2 కి.మీ. నిడివి గల జాతీయ పతాకం చేతబూని ర్యాలీ కదులుతుండడం ప్రత్యేక ఆకర్షణగా నిలిచింది. రాజ్యసభ సభ్యులు వద్దిరాజు రవిచంద్ర, ఎమ్మెల్సీ తాత మధు, రాష్ట్ర విత్తనాభివృద్ధి సంస్థ చైర్మన్ కొండబాల కోటేశ్వర రావు, నగర మేయర్ పునుకొల్లు నీరజ, పోలీస్ కమీషనర్ విష్ణు ఎస్. వారియర్, సుడా చైర్మన్ బచ్చు విజయ్ కుమార్, అదనపు కలెక్టర్లు మొగిలి స్నేహలత, ఎన్. మధుసూదన్, నగర మునిసిపల్ కమీషనర్ ఆదర్శ్ సురభి, నగర డిప్యూటి మేయర్ ఫాతిమా జోహారా, జిల్లా అధికారులు, ప్రజాప్రతినిధులు ఈ ర్యాలీలో పాల్గొన్నారు. ఇదే రోజు వైరా, మధిర, సత్తుపల్లి పట్టణాలతో సహా జిల్లాలోని అన్ని గ్రామాల్లో వేల సంఖ్యలో ప్రజలు స్వచ్ఛందంగా తరలివచ్చి ఫ్రీడం ర్యాలీలో పాల్గొన్నారు.

**ఆగస్టు 14:** సాయంత్రం సాంస్కృతిక సారథి కళాకారుల చేత ప్రత్యేక సాంస్కృతిక జానపద కార్యక్రమాలు

జిల్లా సమాచార శాఖ ఆధ్వర్యంలో తెలంగాణ సాంస్కృతిక సారధుల సమన్వయంతో స్థానిక భక్త రామదాసు కళాక్షేత్రంలో దేశభక్తి నేపథ్య ప్రత్యేక సాంస్కృతిక జానపద కార్యక్రమాలను నిర్వహించారు. రోజంతా చేపట్టన కళాకారుల ప్రదర్శనలు అద్యంతం ప్రజలను ఆకట్టుకున్నాయి.

జిల్లా కేంద్రంలో జరిగిన ఈ వేడుకలకు సుడా చైర్మన్ బచ్చు విజయ్ కుమార్, అదనపు కలెక్టర్ ఎన్. మధుసూదన్, ఖమ్మం ఆర్డివో రవీంద్రనాద్, జిల్లా విద్యాధికారి ఎస్. యాదయ్య, కార్పొరేటర్ కె. మురళి, సిఎంఓ రాజశేఖర్, ఆర్పివోలు ప్రత్యూష, జ్యోతి తదితరులు పాల్గొన్నారు.

**ఆగస్టు 15 :** స్వాతంత్ర్య దినోత్సవ వేడుకలు

స్వతంత్ర దినోత్సవ వేడుకలలో భాగంగా ఈరోజు పోలీస్ పెరేడ్ గ్రౌండ్స్ లో రాష్ర రవాణా శాఖ మంత్రి పువ్వాడ అజయ్ కుమార్ జాతీయ పతాకాన్ని ఆవిష్కరించారు. కన్నుల పండువగా జరిగిన ఈ కార్యక్రమంలో మంత్రి ప్రజలను ఉద్దేశించి 35 నిమిషాలకు పైగా ప్రసంగించారు. జిల్లాలో జరిగిన అభివృద్ధిని ప్రత్యేకంగా ప్రస్తావించారు. ఈ సందర్భంగా నిర్వహించిన శకటాల ప్రదర్శన, స్టాల్ ల ఏర్పాటు, సాంస్కృతిక కార్యక్రమాలు ప్రత్యేక ఆకర్షణగా నిలిచింది. వివిధ శాఖలచే మంజూరైన ఫలాలను లబ్దిదారులకు మంత్రి అందజేశారు. విధుల నిర్వహణలో ప్రతిభ కనబరిచిన ఉద్యోగులకు మంత్రి ప్రశంసా పత్రాలను అందించారు.

కలెక్టరేట్ లో జిల్లా కలెక్టర్ వి.పి. గౌతమ్ జాతీయ పతాకాన్ని ఆవిష్కరించారు.

**ఆగస్టు 16 :** ఏక కాలంలో 'తెలంగాణ వ్యాప్తంగా సామూహిక జాతీయ గీతాలాపన', సాయంత్రం కవి సమ్మేళనాలు జిల్లాలో సామూహిక జాతీయ గీతాలాపన కార్యక్రమం దేశభక్తిని చాటేలా గొప్పగా సాగింది. పల్లె పట్టణం అంటే తేడా లేకుండా పెద్ద ఎత్తున ప్రజలు ఈ కార్యక్రమంలో స్వచ్ఛందంగా భాగస్వామ్యమై జాతీయ గీతాలాపన చేశారు. జిల్లా కలెక్టర్ వి.పి. గౌతమ్, పోలీస్ కమీషనర్ విష్ణు ఎస్. వారియర్, అదనపు కలెక్టర్ ఎన్. మధుసూదన్, స్థానిక ప్రజాప్రతినిధులు స్థానిక జెడ్పి కూడలి వద్ద ఏర్పాటు చేసిన కార్యక్రమంలో పాల్గొన్నారు.

అదే రోజు సాయంత్రం జిల్లా సమాచార శాఖ ఆధ్వర్యంలో స్థానిక భక్త రామదాసు కళాక్షేత్రంలో స్వాతంత్ర స్ఫూర్తి వజ్రోత్సవ దీప్తి అనే అంశంపై కవి సమ్మేళనం నిర్వహించారు. 36 మందికి పైగా కవులు తమ కవితలను వినిపించారు. ఆద్యాంతం పండుగ వాతావరణంలో సాగిన ఈ కవి సమ్మేళనంలో నగర మేయర్ పునుకొల్లు నీరజ, సుడా చైర్మన్ బచ్చు విజయ్ కుమార్, అదనపు కలెక్టర్ ఎన్. మధుసూదన్. ఖమ్మం వ్యవసాయ మార్కెట్ కమిటి చైర్ పర్సన్ లక్ష్మి ప్రసన్న, జిల్లా అధికారులు పాల్గొన్నారు. కవులను శాలువాలు కప్పి సత్కరించారు.

**ఆగస్టు 17 :** రక్తదాన శిబిరాల నిర్వహణ

వేడుకల్లో భాగంగా ఈరోజు రక్తదాన శిబిరాలను నిర్వహించారు. జిల్లా ప్రధాన ఆసుపత్రిలో నిర్వహించిన రక్తదాన శిబిరాన్ని జిల్లా కలెక్టర్ వి.పి. గౌతమ్ ప్రారంభించారు. ఉద్యోగులు, యువత, ప్రజలు స్వచ్ఛందంగా పాల్గొని రక్త దానం చేశారు. సుడా చైర్మన్ బచ్చు విజయ్ కుమార్, జిల్లా వైద్య ఆరోగ్య అధికారిణి డా. బి. మాలతి, వైద్యాధికారులు ఈ కార్యక్రమంలో పాల్గొన్నారు. జిల్లా అంతటా నిర్వహించిన రక్తదాన శిబిరానికి మంచి స్పందన లభించింది.

**ఆగస్టు 18 :** ఫ్రీడమ్ కప్ పేరుతో క్రీడల నిర్వహణ

ఈ ఉత్సవాలలో భాగంగా గ్రామం, మండలం, జిల్లాస్థాయిలో ఫ్రీడం కప్ పేరుతో క్రీడలను నిర్వహించారు. ఈ ఈ క్రీడల్లో విజేతలైన వారికి జిల్లా కలెక్టర్ వి.పి. గౌతమ్, పోలీస్ కమీషనర్ విష్ణు ఎస్. వారియర్, నగర మేయర్ పునుకొల్లు నీరజ, అదనపు కలెక్టర్లు మొగిలి స్నేహలత, ఎన్. మధుసూదన్, మునిసిపల్ కమీషనర్ ఆదర్శ్ సురభి లు స్థానిక సర్దార్ పటేల్ స్టేడియం లో నిర్వహించిన కార్యక్రమంలో బహుమతులు అందజేసి అభినందించారు.

**ఆగస్టు 19 :** దవాఖానాలు, వృద్ధాశ్రమాలు, అనాథ శరణాలయాలు, కారాగారాల్లో పండ్లు, మిఠాయిలు పంపిణీ

వేడుకల్లో భాగంగా జిల్లా కారాగారంలోని ఖైదీలకు జిల్లా కలెక్టర్ వి.పి. గౌతమ్ పండ్లు మిఠాయిలు పంపిణీ చేశారు. శిక్షా కాలం పూర్తి అనంతరం సాధారణ జీవితం గడపడానికి ప్రభుత్వపరంగా సహకారం ఇస్తామని ఆయన అన్నారు. జిల్లా ప్రధాన ఆసుపత్రిలోని మాతాశిశు కేంద్రంలోని బాలింతలకు జిల్లా కలెక్టర్ వి.పి. గౌతమ్, నగర మేయర్ పునుకొల్లు నీరజ లు పండ్లు, మిఠాయిలు పంపిణీ చేశారు. గర్భిణులు, బాలింతలతో ఆసుపత్రిలోనే కలెక్టర్, మేయర్ లు మధ్యాహ్న భోజనం చేశారు.

పాఠశాలల విద్యార్థులకు నిర్వహించిన ఫైనల్ పోటీలను స్థానిక సర్దార్ పటేల్ స్టేడియంలో జిల్లా కలెక్టర్ వి.పి. గౌతమ్, నగర మేయర్ పునుకొల్లు నీరజ, సుడా చైర్మన్ బచ్చు విజయ్ కుమార్ లు ప్రారంభించారు. విజేతలకు సాయంత్రం నగర మునిసిపల్ కమీషనర్ ఆదర్శ్ సురభి బహుమతులను అందజేశారు.



**ఆగస్టు 20 : దేశభక్తిని, జాతీయ స్ఫూర్తిని ప్రకటించే విధంగా ముగ్గుల పోటీలు**

స్వతంత్ర భారత వజ్రోత్సవాలను పురస్కరించుకొని స్థానిక సర్దార్ పటేల్ స్టేడియంలో వేడుకగా రంగవల్లుల కార్యక్రమం జరిగింది. వందల సంఖ్యలో మహిళలు తరలివచ్చి స్టేడియాన్ని ముగ్గులతో తీర్చిదిద్దారు. జాతీయ స్ఫూర్తిని పెంపొందించేలా వేసిన ముగ్గులు అందరినీ ఆకట్టుకున్నాయి. జాతీయ పతాక త్రివర్ణ రంగుల్లో వస్త్రాలు ధరించి, 75 భారత స్వాతంత్ర్య వజ్రోత్సవ వేడుకల ప్రతీకగా 75 ఆకారంలో మహిళలు కూర్పు ప్రత్యేక ఆకర్షణగా నిలిచింది.

**ఆగస్టు 21:వన మహోత్సవం**

స్వతంత్ర భారత వజ్రోత్సవాలను పురస్కరించుకుని ఆదివారం వనమహోత్సవం కార్యక్రమంలో భాగంగా జిల్లా ప్రజాపరిషత్ ఆవరణలో జిల్లా ప్రజాపరిషత్ చైర్మన్ లింగాల కమల్ రాజ్, స్థానిక సంస్థల అదనపు కలెక్టర్ మొగిలి స్నేహలత లు మొక్కలు నాటారు. వనమహోత్సవం కార్యక్రమం ద్వారా ఈ రోజు జిల్లాలోని అన్ని పట్టణాలు, గ్రామాల్లో ప్రజాప్రతినిధులు, అన్ని ప్రభుత్వ శాఖల సహకారంతో జిల్లాలో 2.21 లక్షలకు పైగా మొక్కలు నాటారు.

**ఆలోచింపజేసిన గాంధీ చిత్రం**

75 వ స్వతంత్ర భారత వజ్రోత్సవాలలో భాగంగా రాష్ట్ర ప్రభుత్వ ఆదేశాల మేరకు జాతిపిత మహాత్మా గాంధీ జీవిత చరిత్రపై రూపొందించిన గాంధీ చిత్రాన్ని జిల్లాలోని సినిమా థియేటర్లలో ప్రదర్శించారు. ఈ నెల 9, 10 ,11 వరకు అలాగే 16 నుండి 21 వరకు రెండు విడతలుగా (9) రోజులపాటు ప్రదర్శించారు. 6 వ తరగతి నుండి పదవ తరగతి వరకు ప్రభుత్వ, ప్రయివేటు పాఠశాలలో చదివే విద్యార్థులకు ఈ చిత్రాన్ని ప్రదర్శించారు. స్వతంత్ర పోరాట సంగ్రామం దృశ్యాలు స్వతంత్ర సమరయోధుల త్యాగాలను తెలియజేసేలా సాగిన ఈ చిత్రం విద్యార్థులను అమితంగా ఆకట్టుకుంది.

**స్వతంత్ర భారత వజ్రోత్సవ వేళ... విద్యుత్ దీపాలకాంతుల జిగేలులు**

స్వతంత్ర భారత వజ్రోత్సవ వేల జిల్లా కేంద్రం, సత్తుపల్లి, మధిర, వైరా పట్టణాలు సహా గ్రామాలు విద్యుత్ దీప కాంతులతో ప్రజలకు కనువిందు చేశాయి. లకారం పార్క్, కలెక్టరేట్, ప్రభుత్వ కార్యాలయాలు, వాణిజ్య సంస్థలు సహా పలు ప్రధాన కూడలులు విద్యుత్ కాంతులతో జిగేలుమన్నాయి.

జిల్లాలో వేడుకలు ఆ దేశభక్తిని పెంపొందించేలా న భూతో న భవిష్యత్తు అన్నట్లు జరిగాయి. రెవెన్యూ, పోలీస్, పురపాలక సంఘాలు, విద్యాశాఖ, క్రీడా శాఖ, జిల్లా గ్రామీణాభివృద్ధి సంస్థ, పంచాయితీ రాజ్ శాఖ, సమాచార పౌరసంబంధాల శాఖలు క్రియాశాలక పాత్ర పోషించాయి. జిల్లా కలెక్టర్ ఆదేశాల మేరకు వేడుకలు నిర్దేశిత షెడ్యూల్ ప్రకారం జరిగేలా జిల్లా అదనపు కలెక్టర్ లు మొగిలి స్నేహలత, ఎన్. మధుసూదన్ లు ప్రభుత్వ శాఖల జిల్లా అధికారులు, క్షేత్ర అధికారుల తో సమన్వయం చేశారు.



**జిల్లా కలెక్టర్ అభినందన**

రాష్ట్ర ప్రభుత్వం, రాష్ట్ర రవాణా శాఖ మంత్రి పువ్వాడ అజయ్ కుమార్ మార్గదర్శనం మేరకు జిల్లాలో ఈ నెల 9 నుంచి 21 వరకు నిర్వహించిన 'భారత స్వాతంత్ర్య వజ్రోత్సవ ద్విసప్తాహం' కార్యక్రమాలు విజయవంతం అయ్యాయని జిల్లా కలెక్టర్ వి.పి. గౌతమ్ తెలిపారు. ప్రజల్లో దేశభక్తిని పెంపొందించేలా, స్వతంత్ర సమర యోధుల త్యాగాలను తెలియజేసేలా రాష్ట్ర ప్రభుత్వ ఆదేశాల మేరకు నిర్వహించిన ఈ వజ్రోత్సవ వేడుకల్లో భాగస్వామ్యమైన ప్రజా ప్రతినిధులు, అధికారులు, పౌరులకు ధన్యవాదాలు తెలిపారు. నిర్దేశిత షెడ్యూల్ ప్రకారం కార్యక్రమాలు విజయవంతం అయ్యేలా కృషి చేసిన అధికారులకు జిల్లా కలెక్టర్ అభినందనలు తెలిపారు.